నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 2 జూన్ 2023

ఘనంగా రైతు దినోత్సవ నిర్వహించండి : కలెక్టర్ రవి నాయక్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 3 న నిర్వహించనున్న రైతు దినోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. రైతు దినోత్సవ నిర్వహణ విషయమై గురువారం అయిన వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు దినోత్సవం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించేందుకు మండలాల ప్రత్యేక అధికారులతో పాటు, నియోజకవర్గ అధికారులు, అదేవిధంగా మండల స్థాయి అధికారులు సైతం ముందే రైతు వేదికలను తనిఖీచేయాలని, అన్ని రైతు వేదికలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్, డిఆర్డిఓ యాదయ్య, మండలాల ప్రత్యేక అధికారులు, రైతు వేదికల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయ సంచాలకులు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

నేడు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 2 న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 న ఉదయం 8:15 నిమిషాలకు రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి .శ్రీనివాస్ గౌడ్ ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఉన్న అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తారని తెలిపారు. అనంతరం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, అలాగే పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.

శతాబ్ది కల...దశాబ్ది ఉత్సవాలు

- ఉమ్మడి జిల్లాలో 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ఉత్సవాలపై సమీక్షలు



ఆరు దశాబ్దాల కల నెరవేరింది. వందలాది మంది ప్రాణాలు త్యాగం చేసి సాధించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. కలెక్టర్లు మొదలుకొని మంత్రుల దాకా ఉత్సవాల విజయవంతం పై దృష్టి సారించారు. ఇప్పటివరకు ఉత్సవాలకు సంబంధించిన నిధులు ఏమీ రాలేదు. అయినా అధికారులు వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో జరిగిన అభివృద్ధిని శకటాలుగా ప్రదర్శించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే సంక్షేమ పథకాలు భారీ ప్రాజెక్టులు కులవృత్తులకు సంబంధించిన శకటాలను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంచారు. కలెక్టర్లు వివిధ రంగాలకు చెందిన జిల్లా అధికారులు సమీక్షలు నిర్వహి ంచారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజలు సుదీర్ఘంగా పోరాటాలు చేశారు. పోరాటాల ఫలితమే రాష్ట్ర ఆవిర్భావం జరిగి పది సంవత్సరాలైయ్యింది.ఈ సందర్భంగా ప్రభుత్వం దశాబ్దాల ఉత్సవాలు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామమే. అయితే రాష్ట్రం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల విషయంలోనే ప్రజలు అనేక ప్రశ్నలు వస్తున్నాయి.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రస్తుతం ఎవరి నోట విన్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల గురించి మాట్లాడుతున్నారు.ఇప్పటికే ప్రభుత్వ శాఖలకు నిధులు విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసేది. అయితే ఇప్పటికీ ఆయా ప్రభుత్వ రంగ సంస్థలకు నిధులు రాలేదు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పనులు నిర్వహిస్తున్నారు. కలెక్టర్,ఎస్పీ కార్యాలయాల సుందరీకరణ పట్టణానికి ఇరువైపులా ఉన్న హరితహారం మొక్కలు వీధిలైట్లను వేశారు. పంచాయతీ రాజ్ రోడ్లు, భవనాలు, మున్సిపాలిటీ, రెవెన్యూ హాస్పిటల్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ ఒంటి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై నిమగ్నమై ఉన్నారు.సంతృప్తికరమైన పనులు కొన్ని నిర్వహించినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆశించిన స్థాయిలో అభివద్ధి జరిగే లేదనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సంక్షేమ పథకాల అభివృద్ధిఎలా జరుగుతుందో ప్రజల దష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఉంది. సందర్భంగా అనేక రంగాలకు చెందిన కార్యక్రమాలు ఉంటాయి. వచ్చేది ఎన్నికల సంవత్సరం ప్రజలకు ప్రభుత్వం ఎటువంటి పథకాలను అందిస్తుందో చెప్పాల్సి ఉంది. సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రచారంలో పెట్టనున్నది.గతంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. పండుగ జరిగిన తర్వాత నిధుల మాట ఎత్తలేదు. ఇప్పుడు సర్పంచులు మండల అధికారులు దశాబ్ద ఉత్సవాలపై ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలను నిలపీయకుండా ప్రతి ఒక్కటి అమలు చేయాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

నిధులు ఇవ్వకుండా..

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినోత్సవం అత్యంత వైభవంగా జరుపుకుంటుంది. అయితే ప్రభుత్వ శాఖలకు నిధులు ఇవ్వకుండా ఎలా ప్రదర్శించాలని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటివరకు జిల్లా కార్యాలయాలు మండల కార్యాలయాల్లో కనీసం కాంటెంజెన్సీ నిధులు కూడా లేవు. ఈ పరిస్థితుల్లో దశాబ్ది ఉత్సవాల నిర్వహణ ఎలా చేయాలని తలలు పట్టుకుంటున్నారు. ఆరు నెలలుగా బడ్జెట్ లేదు. తెల్ల కాగితాలు గుండుసూదులు సైతం సొంతంగా కొనుగోలు చేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో దశాబ్ ఉత్సవాలు ఎలా జరపాలని ఉద్యోగులు మంత్రులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులు ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేస్తే 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు సజావుగా నిర్వహిస్తారు. అభివృద్ధి కోసం మున్సిపాలిటీ నిధులు ఖర్చు చేయాలని ఉన్నప్పటికీ సాంకేతిక కారణాల దృష్ట్యా అవి ఖర్చు చేయడం లేదు.

మంత్రులు, ఎమ్మెల్యేల హడావుడి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు హడావుడి చేస్తున్నారు. నిధులు లేకుండా హడావిడి చేసిన ఉపయోగం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి ఆవిర్భావ దినోత్సవానికి నిధులు కేటాయించాలని కోరుతున్నాం. 65 ఏండ్ల పోరాటాన్ని నెమరు వేసుకుంటూ ముందుకు కలగాలని పట్టుదలతో ఉన్నారు.

శతాబ్ది ఉత్సవాలపై పెదవి విరుపు

శతాబ్దిత్వాలపై పలు ప్రతిపక్ష పార్టీల నాయకులు పెదవి విరస్తున్నారు. వాస్తవం ఏర్పడిన తర్వాత ఏమి సాధించారని దశాబ్ది ఉత్సవాలు.జరుపుతున్నారని ప్రశ్నిస్తున్నారు. గతంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయకుండా ఉత్సవాలు ఎలా జరుపుతారని కొంత మంది మండిపడుతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఏర్పడిన తర్వాత వెంటనే దళితులకు సాగుభూమి మూడెకరాలకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఇప్పటివరకు 600 ఎకరాలు మాత్రమే పంపిణీ చేశారు.రెండోసారి అధికారంలోకి రాకముందు ప్రచారంలో ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, నిరుద్యోగులకు భృతి లక్ష రూపాయల రుణమాఫీ లాంటివి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో ఏవీ అమలు చేయకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో రాజకీయం చేస్తున్నారని కొంత మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చదువుతోపాటు క్రీడలలో రాణించాలి



మహమ్మదాబాద్ : ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడాలలో రాణించాలని బిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రస్తుత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం రిటైర్డ్ ఉపాధ్యాయులు బాలచందర్, ముంతాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ సమ్మర్ క్యాంప్ లో భాగంగా బిఎంఆర్.. ఫౌండేషన్ తరపున 160 మంది విద్యార్థులకు,10 మంది కోచ్ లకు బిఎమ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రస్తుత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు టీ షర్ట్స్.. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు క్రీడలలో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, చింత కింది కేశవులు, గోపాల్,చిన్నయ్య,ఎజాజ్,వేణు గౌడ్,బాబా, షఫీ పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్ సింగును అరెస్టు చేయాలి

మహబూబ్ నగర్ : మహిళ రేజర్లపై లైంగిక దాడులకు పాల్పడిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుని వెంటనే అరెస్టు చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నేషనల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి గార్ల పిలుపుమేరకు మహిళా రెజ్లార్లకు మద్దతుగా జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోది, అమిత్ షా లా దిష్టిబొమ్మలు దహనం బీజేపీ ఎంపీ రెస్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిస్ బుషన్ సింగ్ మహిళా రేజ్లార్లపై లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని మహిళ రేజ్లార్లు చేస్తున్న పోరాటానికి మద్దతుగా జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మోడీ అమిత్ షా లా దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హాక్ ,మరుగాల్ల సాయిబాబా , ఖాజా అజ్మత్ అలీ, పట్టణ అధ్యక్షులు సల్మాన్ , అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శివశంకర్ గౌడ్ , బాబు మియా, జహీర్ , మస్తాన్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్ వద్ద పనులను మంత్రి పరిశీలన

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, ఐలాండ్ పనులను గురువారం మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. అల్మాస్ ఫంక్షన్ హాల్ నుంచి ట్యాంక్ బండ్ చేరుకునే క్రమంలో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వర్షాలు ప్రారంభం కాకముందే వరద నీటి డ్రైనేజ్ పనులను పూర్తి చేసి స్థానికులకు చిన్న ఇబ్బంది కూడా లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ను ఆదేశించారు. ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులను మరింత వేగంగా చేపట్టి పూర్తిచేయాలన్నారు. మంత్రి వెంట ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు ఉన్నారు.

మల్లయోధులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాల ధర్నా



మహబూబ్ నగర్ : మల్లన్న యోధులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాల బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం పిలుపుమేరకు తెలంగాణ చౌరస్తా లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన మహిళ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక మేధావి సంఘం నాయకులు మాట్లాడుతూ మహిళా మల్లయోధులపై లైంగిక దాడికి పాల్పడిన బ్రిజ్ భూషణ్ బీజేపీ ఎంపీ ని తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని,రెజ్లర్ల అధ్యక్ష బాధ్యతలను తొలగిం చాలని, ఎంపీ పదవి నుంచి తొలగించాలని, డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల నాయకులు సిఐటియు, ఏఐటీ యూసీ, ఐఎఫ్‌టియు, పాలమూరు అధ్యయన వేదిక, చైతన్య మహిళా సంఘం, ఐద్వా, టిపిఎస్‌కె, తెలంగాణ సాహితీ, టిఎఫ్‌టియూ, బిఎస్‌పి, జెఎంబివి. పాలమూరు లేబర్ సంఘం, తదితర సంఘాలు భారీ ఎత్తున నిరసనలు, తెలంగాణ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నాయ కులు వల్లభపురం జనార్ధన,ఖాజా మినుద్దీన్, నల్లవెల్లి కురుమూర్తి సి. వెంకటేష్,ఎం రామ్మోహన్, వి. కురుమూర్తి, తిమ్మప్ప శ్రీదేవి పద్మ మోహన్, తిరుమలరెడ్డి, గోపాల్ విజయ్ కుమార్, కురుమయ్య పాల్గొన్నారు.

నేడు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించాలని గురువారం జిల్లా కేంద్రంలో చేపట్టబోయే కార్యక్రమాలు జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ కే నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీన సురక్షా దినోత్సవం సందర్భంగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు అప్పన్నపల్లి ఫ్లైఓవర్ నుండి మహబూబ్ నగర్ టౌన్ లో ముఖ్యమైన కూడలిలమీదుగా నూతన కలెక్టరేట్ వరకు జరిగే సురక్ష దివాస్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. . ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డిఎస్పి మహేష్, యాడిఎస్పి శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు, రిసర్వ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మిడ్జిల్ లో ఇంటర్మీడి యట్ చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపల్ వెంకటయ్య శాలువాతో ఘన సన్మానం చేశారు. గురువారం మండల కేంద్రంలోని కళాశాల కార్యాలయంలో సింధు అనే విద్యార్థి బైపీసీలో 1000 మార్కులకు 949 సాధించి నందుకు ఎంపీసీ లో భూమిక1000 మార్కు లకు 864 సాదించినందుకు అభినందించారు. కార్యక మంలో ప్రిన్సిపాల్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు.

గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో తెలంగాణరాష్ట్రఆవిర్భవదినో త్సవం సందర్భంగా చేపట్ట నున్న పలు కార్యక్రమాల పై ప్రజాప్రతి నిధులు, అధికా రులతో సమీక్ష సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. తెలం గాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది అమరవీరుల బలి దానాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ నిరాహార దీక్ష ద్వారా, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యా ంగంద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించడం జరిగింద న్నారు. విధంగా కార్యక్రమాలు 22 రోజుల పాటు ప్రభుత్వమే నిర్వహిం చనున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరేందర్ రెడ్డి, తాసిల్దార్ రాజీవ్ రెడ్డి, ఎంపీడీవో సాయి లక్ష్మి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి , సర్పంచ్‌లు నిరంజన్, జంగయ్య, నారాయణ్ రెడ్డి, అక్తర్ బేగం, ఎంపిటిసి రాజా రెడ్డి పాల్గొన్నారు.



ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొట్టాలి : కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి

జూన్ 5వ తేది " ప్రపంచ పర్యావరణ దినోత్సవం" పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమి కొట్టండి" అనే అంశంపై ఏర్పాటుచేసిన బ్రోచర్లను గురువారం ఐ.డి. ఓ.సి. సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ఆర్డిఓ పద్మావతి, ఏ ఎస్ పి షాకీర్ హుస్సేన్, డిఆర్డిఓ నరసింహులు, కలెక్టరేట్ ఏవో రాజేందర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాళ్లకు నేల కొరిగిన చెట్లు...

నవ తెలంగాణ- వీపనగండ్ల



మండల పరిధిలోని గోవర్ధనగిరి వెలగొండ గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రోడ్డు మీద రోడ్డుపక్కల ఉన్న చెట్లు సాయంత్రం ఈదురు గాలులకు మూడు చెట్లు నేలకొరిగి రోడ్డుమీద అడ్డంగా పడి ఉన్నాయి. దీంతో అటువైపు ఎవరు ప్రయాణికులు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి: కలెక్టర్



నవ తెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులకు ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో "ఐ లవ్ వనపర్తి" సింబల్ వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్ లో జూన్ 7వ. తేదీన నిర్వహించనున్న "సాగునీటి దినోత్సవం" ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రైతు వేదిక దినోత్సవం సందర్భంగా జూన్ మూడవ తేదీన నిర్వహించనున్న రైతు వేదిక, నాగవరం వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఏర్పాట్ల పట్ల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు అందించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ఎస్.ఈ, ఈ.ఈ. నీటి పారుదల శాఖ, ఏవో రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వనపర్తి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జరుపుకుంటున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9 గంటలకు సమీకృత కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమరవీరుల స్తుపానికి నివాళులు అర్పించి జాతీయ పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు జరుపుకుంటున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లాలోని ప్రముఖులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, స్వాతంత్ర్య సమర యోధులు , ప్రజా ప్రతినిధులు, స్వచంద సంస్థల ప్రతినిధులు, పుర ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు హాజరై





వేడుకను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

పెబ్బేరు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేద్దామని ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ పెబ్బేర్ లో ఆవుల శైలజ కురుమూర్తి అధ్యక్షతన జడ్పిటిసి సభ్యులు పెద్దింటి పద్మా వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేయడమైనది. సమావేశానికి సంబంధించి నేటి నుండి చేయబోయే కార్యక్రమాల గురించి చర్చిస్తూ మూడో తారీఖు నాడు తెలంగాణ రైతు దినోత్సవం ఏర్పాట్ల గురించి చర్చించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం కోఆర్డినేటర్ లు తెలంగాణ దశాబ్ద ఉత్సవాల కమిటీ కన్వీనర్ తాసిల్దార్ శ్రీ అబ్రహం లింకన్ కమిటీ మెంబర్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ రైతు వేదిక క్లస్టర్ ఆఫీసర్స్ మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్ స్టేషను వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ,రికార్డులను మరియు క్రైమ్ ఫైల్స్ ను తనిఖీ చేయడం జరిగింది.తగు సూచనలు సిబ్బందికి సూచించారు .గత మూడు సంవత్సరాల కాలంలో నమోదైన అన్ని కేసులను పరిశీలించి మండలంలో ఉన్న రౌడీలు అనుమానుతి ల యొక్క ఫైల్స్ యు తనిఖీ చేయడం జరిగింది . అనంతరం పోలీసు సిబ్బందికి నిర్వహించిన విధుల గురించి ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు జిల్లా ఎస్పీకి వివరించారు . విధుల పట్ల అంకిత భావం తో ఉండాలని ,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని న్యాయ బద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, చట్టాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. నకిలే విత్తనాలపై గట్టిగా ఉంచాలని అన్నారు.ఆర్థిక నేరాలు కట్టడి చేయాలని అందుకోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలను చైతన్య పరచాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమాచారమైన 100కు డయల్ చేసి తెలుపవచ్చుని సూచించారు . కార్యక్రమంలో అమర చింత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బీటీ రోడ్డు నాణ్యత ప్రమాణాలను పరిశీలన

నవతెలంగాణ -వీపనగండ్ల

తుంకుంట నుండి గోవర్ధనగిరి చేపడుతున్న డబల్ రోడ్డు బీటీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం క్వాలిటీ కంట్రోల్, పంచాయతీ శాఖ డి ఈ చెన్నయ్య చెన్నయ్య అధికారులు పనులను చేశారు. వీపనగండ్ల నుంచి గోవర్ధనగిరి మధ్యలో మూడున్నర కిలోమీటర్లు మెటల్ రోడ్డు కంకర పనులను పరిశీలన చేశారు. ఎంత కంకర వేశారు ఎంత క్వాలిటీ ఉందని పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు నాణ్యత పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరావు, పి ఆర్ ఏ ఈ విద్యాసాగర్ రెడ్డి, ఈ కంట్రోల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి సరోజ రాఘవేందర్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు ఉనియోగించూ కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నికిత, క్లస్టర్ అధికారి అయుబ్ ఖాన్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, అమ్మాజీ సర్పంచ్ మురళీధర్ రావు కుమారుడు లక్ష్మణరావు, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు కుమ్మరి వెంకటన్న, వార్డు మెంబర్ భాస్కర్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూంలకు మోక్షమెప్పుడు ?

- నిర్మించి ఏడాదైనా ప్రారంభోత్సవానికి దోచుకొని గౌతపూర్ డబల్ బెడ్ రూమ్ లు.
- డబల్ బెడ్ రూమ్ లో చుట్టూ ఎరిగిపోయిన పిచ్చి మొక్కలు

నవతెలంగాణ - బాలానగర్



జిల్లా బాలానగర్ మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో గత సంవత్సరం నిర్మించబడిన డబల్ బెడ్ రూములు 24కు ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు డబల్ బెడ్ రూమ్ లో వ్యవహారం కాంట్రాక్టర్ నిర్మించి గత సంవత్సరమే పూర్తయినట్లు తెలిపారు. కేవలం అండర్ డ్రైనేజ్ పనులు తెలిపారుప్ లైన్లు మాత్రమే నిర్మించేది ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు డబల్ బెడ్ రూములు తాళాలు పగలగొట్టి ఆధీనం చేస్తామని గతంలోనే టీపీసీసీ జడ్చర్ల సంయుక్త కర్త అనిరుద్ రెడ్డి ప్రకటించారు డబల్ బెడ్ రూమ్ లో ముందు గ్రామస్తులచే ధర్నా నిర్వహించారు ఇప్పటివరకు ఎవరు ముందుకు రాకపోవడంతో డబుల్ బెడ్ రూమ్ ల వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడి లాగానే ఉండిపోయాయి. లబ్ధిదారులు మాత్రం డబల్ బెడ్ రూమ్ ల కోసం ఎదురుచూస్తున్నారు.



వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి :ఎన్‌పిఆర్‌డి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లాలోని వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని వికలాంగుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మధుబాబు డిమాండ్ చేశారు. గురువారం ఎన్పిఆర్డి జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మధుబాబు అధ్యక్షతనసీఐటీయూ ఆఫీస్ లో జరిగింది ఈ సమావేశానికి ఎన్పిఆర్డి జిల్లా గౌరవాధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు 5% కోట అమలుపరచాలని, వికలాంగుల పెన్షన్లు 6 వేలకు పెంచాలని ,బస్సు పాసులు ట్రైన్ పాసులు అందరికీ ఇవ్వాలని, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ పర్సెంట్ ప్రకారం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ దశాబ్ద ఉత్సవాలు ఘనంగా జరపబోతుందని వికలాం గులకు ఆత్మగౌరవం సమానత్వం వివక్ష వ్యతిరేకంగా రక్షణ చట్టాలు తీసుకురావాలని ,వికలాంగుల ఆత్మగౌరవంతో బతికే రకంగా వారికి అండగా నిలబడాలని ఆయన కోరారు .ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ వికలాంగులను చైతన్యవంతం చేయడానికి ప్రభుత్వపరంగా అమలవుతున్న జీవోలు సంక్షేమ పథకాలు ప్రభుత్వాలు నుంచి రావాల్సిన పథకాల గురించి వికలాంగులకు అవగాహన కల్పించడానికి ఈ నెల 16 17 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించబోతున్నామని ఈ తరగతులకు ఉమ్మడి జిల్లాలోని వికలాంగులు హాజరు కావాలని ఆయన కోరారు .ఇందులో భాను మొగులయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఆశాలకు పరీక్షను రద్దు చేయాలి

- ఫిక్స్ వేతనం 18వేలు చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



వనపర్తి : ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం నిర్వహించే ఎగ్జామ్ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. సమావేశానికి పుట్ట ఆంజనేయులు ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆశా కార్యకర్తలకు నిర్వహించాలనుకుంటున్నా ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆశ కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000 చెల్లించాలని కోరారు. జూన్ 5న పి.హెచ్.సి ల ముందు, జూన్12న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా లు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు వైద్యం అందించే దిశగా ఆశ వర్కర్స్ ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు మందులు సకాలంలో అందిస్తున్నారన్నారు. ఆశాలు ప్రారంభం నుండి నేటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అన్ని ట్రైనింగ్ లు పూర్తి చేశారన్నారు. రికార్డు లు రాయడం, టెస్టు చేయడం, ఆన్లైన్ పనులు చేస్తున్నారన్నారు. కరోనా మహమ్మారిని తరిమికొట్టే విధంగా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించడంలో ఆశాలు కీలక పాత్ర పోషించారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం పరీక్ష పెట్టి వాటిలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఆశాలకు సర్టిఫికెట్ ఇస్తామని, లేకుంటే విధుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం చాలా దారుణమన్నారు. ఆశాలకు నష్టం కల్గించే ఈ నిర్ణయన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కనీస వేతనం రూ. 18000/-లు ఫిక్స్ వేతనాలు ఇవ్వాలని జూన్ 5న,పి.హెచ్.సి ల ముందు, జూన్12 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా లు చేయాలన్నారు. రాష్ఠం ఏర్పడి సం,,లు గడిచిన ఆశాల సమస్యలు మాత్రం పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. నేటికి ఆశాల పై పని భారం మోపుతూ ఆశాలను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉద్యోగ భద్రత లేదని, పిఆర్సి లేదని,ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశాల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆశాలకు పెట్టె ఎగ్జామ్స్ రద్దు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యామల, అరుణ, రమాదేవి, శివమ్మ, చెంద్రకల, లక్ష్మీ, కమల తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

నవ తెలంగాణ- వీపనగండ్ల

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలో ఆయా గ్రామాలలో ప్రజా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు

ఉపకార వేతనాల దరఖాస్తుకు నేటి నుంచి జూన్ 15 వరకు అవకాశం

వనపర్తి : వనపర్తి జిల్లాలో 2023-24 విద్యాసంవత్సరానికి బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోలేకపోయిన ఫ్రెషర్లు, రెన్యువల్ విద్యార్థులకు ఎస్సీ సంక్షేమశాఖ మరో అవకాశం ఇచ్చింది. జూన్ 1 నుంచి 15 వరకు ఈ-పాస్ వెబ్‌సైట్లో ఆన్‌లైన్ దరఖాస్తు అందుబాటులో ఉంటుందని వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నుషిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వివాహ వేడుకలకు డాక్టర్ శ్రీనివాసులు హజరు

వీపనగండ్ల :మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య ఆహ్వాన మేరకు వారి కుమారుడు కలింద్ర లావణ్య వివాహ వేడుకలకు కొల్లాపూర్ టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పగిడాల శ్రీనివాసులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

గడగడలాడిస్తున్న వీధి కుక్కలు



నవతెలంగాణ - రేవల్లి

నాగపూర్ గ్రామంలో రోజు రోజుకి వీధి కుక్కల ఆకడాలు ఎక్కువైపోయింది, గడిచి పోయిన నెలలో హైదరాబాదు అంబర్ పెట్ లో జరిగిన విషాదం, వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన విషయం విన్న వార్త గ్రామస్తులు అడవిలో ఉండే "క్రూర మృగాల " కన్నా వీధిలో ఉండే కుక్కలను చూస్తానే ఉలిక్కిపడుతున్నారు. నాగపూర్ గ్రామంలో ప్రతి కాలనీలో వీధి కుక్కలు కాపు కాసుకొని ఉంటున్నాయి, ఎవరిని ఎప్పుడు కరుస్తాయో తెలియదు తింటాయో తెలియదు అనే భయానికి గురవుతున్నారు. విషయంపై వీధి కుక్కల గురించి గ్రామ సర్పంచ్ అధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకొని" జిహెచ్ఎంసి అధికారులకి " చెప్పి పరిష్కారం చేయాలని గ్రామస్తులు తెలిపారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ - వనపర్తి



నేటి నుంచి నిర్వహించనున్న "తెలంగాణ అవతరణ దినోత్సవం" వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం ఐ.డి. ఓ.సి. సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవతరణ వేడుకలలో డయాస్, బారికేడ్స్, మైక్ సిస్టం, పోడియం, పూలు, ఫ్లోరల్ డెకరేషన్, స్టాల్స్ ఏర్పాటు, త్రాగు నీరు, టెంటు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీసు బందోబస్తు, డ్రోన్ ద్వారా వీడియో కవరేజీ, నిరంతర విద్యుత్ సదుపాయం తదితర అంశాలపై చర్చించి, సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ నిర్వహణలో భాగంగా (11) శాఖలు పాల్గొనే విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్టాల్స్ ప్రదర్శనలో ఉత్తమ శాఖలను గుర్తించి బెస్ట్ అవార్డు అందజేయటం జరుగు తుందన్నారు. అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ చర్చించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలలో పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. విద్యా శాఖ తరుపున పాఠశాల, కళాశాల, వైద్య విద్యార్థులు కార్యక్రమాలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, ఎ.ఎన్.ఎం.లు, ఎస్.హెచ్.జి. సభ్యులను భాగ స్వామ్యం చేయాలన్నారు. రవాణా వసతి, మౌలిక సదు పాయాలు కల్పించాలన్నారు. ఈ సమా వేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణు గోపాల్, ఆర్డీవో పద్మావతి, ఎ.ఎస్.పి. షాకీర్ హుస్సేన్, డి ఆర్ డి ఏ నరసింహులు, హార్టికల్చర్, విద్యుత్ శాఖ, వైద్యశాఖ, ఎస్సీ, ఎస్టి, బిసి, శాఖల అధికారులు, పశుసంవర్ధక శాఖ, పౌరసరఫరాల శాఖ, విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా పరిధిలోని ఆంజనేయ సమీపంలో గురువారం బైక్ గోడకు గుద్దుకొని చనిపోయిన సంఘటన జిల్లాల్లో చోటేసుకుంది ఎస్సై రామరాజు కథనం ప్రకారం పానగల్ నుండి వనపర్తికి వస్తున్నటువంటి అర్జున్ రిషి వర్మ అంజనగిరి సమీపంలో బైక్ గోడకు గుద్దుకొని రిషి వర్మ అనే అబ్బాయి చనిపోయాడు అర్జున్ అనే అబ్బాయి పరిస్థితి విషమంగా ఉండటంతో మహబూబ్నగర్ కు తరలించారు చనిపోయినటువంటి రిషి వర్మ వనపర్తి హరిజనవాడ కు చెందిన కురుమయ్య కుమారుడు గాయపడినటువంటి అర్జున్ వనపర్తి వాసిగా తండ్రి పేరు కుమార్ గా తెలిపారు

నేడు సోనియ గాంధీ పటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ- రేవల్లి

సోనియ గాంధీ పటానికి పాలాభిషేకం, సోనియ గాంధీ పటానికి పాలాభిషేకం శుక్రవారం నిర్వహించనున్నట్లు రేవల్లి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు అన్నారు. రేవల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో టీపీసీసీ ఆదేశాలతో మాజీ మంత్రి వర్యులు ఏఐసీసీ కార్యదర్శి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనపర్తి ఎక్స్ "ఎంఎల్ఏ" డాక్టర్ జీ. చిన్నారెడ్డి గారి పిలుపు మేరకు. జూన్ 2 న సోనియ గాంధీ తెలంగాణ యొక్క ఆకాంక్షను ఆశయాలను నెరవేర్చి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ను అవతరించుకున్న శుక్రవారం రేవల్లి మండలం లో ఉదయం 10:00 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ, సోనియ గాంధీ పటానికి పాలా భిషేకం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జండా స్థలానికి ప్రతి గ్రామాల నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు కదిలి రావాలని కోరారు.

వారం రోజులు ఇద్దరు మంత్రులు కొట్ల రూపాయల అభివృద్ధి పనులు

- మరో పది రోజుల్లో పేదలకు ఇండ్లు
- నిద్రాహారాలు మాని నియోజక వర్గంలో అభివృద్ధి చేపడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల : జడ్చర్ల నియోజకవర్గం గత వారం రోజులుగా అనేక కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పూర్తిచేసుకుని ఇద్దరు మంత్రుల చేత ప్రారంభానికి నోచుకుంది. గత నెల రోజులుగా మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి నిద్రాహారాలు లేకుండా కేవలం నియోజకవర్గం అభివృద్ధి పేదలకు ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ విషయాలలో మాత్రమే నిమగ్నమై ఉన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే గాని ఏ మంత్రి గాని చేయని విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రతి కాలనీలో ప్రతి గడపకు తిరుగుతూ వారి అవసరాలు తెలుసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలా లేక ప్రభుత్వం కొత్తగా అందించే మూడు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలా అనే విషయాలను కూలంకుషంగా తెలుసుకుంటూ తిరుగుతున్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాత్రం ఎన్నికల కొరకు కాకుండా కేవలం ప్రజా నాయకుడిని అంటూ అందరితో కలిసి తిరగడం ఇదే సమయంలో నియోజకవర్గ ప్రజల కలయిన 100 పడకల ఆసుపత్రిని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అయిన హరీష్ రావుతో ప్రారంభించారు. కేవలం రెండు రోజుల వ్యవధిలో మండలంలోని కోడుగల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గిరిజన బాలికల గురుకుల కళాశాల భవనంతో పాటు మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాల భవనాన్ని ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తో ప్రారంభింపజేశారు. కేవలం మూడు రోజుల్లోనే దాదాపు 60 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన ఆస్పత్రి కళాశాల భవనం పాఠశాల భవనాలను ప్రజలకు అంకితం చేశారు. నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 8వ తేదీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా దాదాపు 500 పైగా డబల్ బెడ్ రూమ్ లను పేద ప్రజలకు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఆయన తిరుగుతున్న తీరును చూస్తున్న ప్రతిపక్ష నాయకులకు కనీసం మాటలు కూడా రావడం లేదంటే అతిశక్తి కలగక మానదు. ఏది ఏమైనా కేవలం 15 రోజుల వ్యవధిలో జడ్చర్ల నియోజకవర్గంలో గతంలో ఏనాడు చేపట్టనని అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతున్నందుకు ప్రజలు మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డిని అభినందిస్తున్నారు.





పెంచిన వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిలరామయ్య



నవతెలంగాణ- కందనూలు

జిల్లా జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్లకు కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి పొదిలరామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా జనరల్ ఆస్పత్రి వద్ద వంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. దాదాపుగా 35సంవత్సరాల నుంచి అతితక్కువ వేతనతో పనిచేస్తున్న ఇప్పటి వంకు వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం ఏమాత్రం చొరవ చూపలేదని ఆయన విమర్శించారు. కనీస వేతనాలజీవో వచ్చినప్పటికీ 330 పడకల జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి జీవో నెంబర్ 60అమలు చేసి అదన పు సిబ్బందిని పెంచాలన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించే విధంగా కార్మికులకు రావాల్సిన రూ. 16,500 వేతనం వెంటనే వచ్చేవిధంగా అదనపు సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంట్రాక్టర్ల స్వలాభ కుట్రలతో జిల్లా ప్రభుత్వ దవాఖాన కార్మికులు దగా పడుతున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ఆరోపించారు. ఆస్పత్రి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలను వెంటనే అమలు చేయాలని కొనసాగుతన్న నిరవధిక సమ్మె గురువారంతో నాల్గోరోజుకు చేరింది. (ఏఐటీయూసీ) నేతృత్వంలో భాగంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిఎదుట ఒంటి కాళ్లపై నిల్చొని నిరసనచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి కార్మి కులు మణెమ్మ, గౌరమ్మ, సంతోషి, రేణుక, వెంకటమ్మ మహేశ్వరి, అలివేల, బురాన్, అలివేలమ్మ, నిరంజన్, బాలకృష్ణమ్మ, రాధ, శాంతమ్మ, బాలమణి, అలివేల, నిరంజన్, గిరి, వెంకటేష్, శేఖర్, బాలకృష్ణ వెంకట్ పాల్గొన్నారు.

బొడ్రాయి మహెూత్సవంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ- కల్వకుర్తి

మండల పరిధిలోని కురుమిద్దలో జరుగుతున్న బొడ్రాయి మహెూత్సవంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో బొడ్రాయి మహెూత్సవం ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని కొనియాడారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి, దామోదర్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, నాయకులు రవి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రానికి చెందిన మిద్దె కృష్ణకుమార్ (30) బుధవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మండల రైతు సమితి అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి గురువారం పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతోపాటు మంగి, మురళి, సాంబ, అంజి, రిజ్వాన్, పరుశురాములు, నరసింహ తదితరులు ఉన్నారు

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

మండల పరిధిలోని రామగిరి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో పర్యటించిన ఆయన స్థానికులతో కలిసి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు అంబేద్కర్ విగ్రహానికి ఆర్థిక సాయం అందజేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు త్వరలో అందిస్తాం

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి శానిటేషన్ కార్మికుల వేతనాలు పెంచుతామని, కొంత సమయం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలను వీలైనంత త్వరలో అందిస్తామని తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్.రమేష్ రెడ్డి హామీ ఇచ్చారని, ఏఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ తెలిపారు. ప్రభుత్వం ఆస్పత్రి కార్మికులకు వేతనాలు పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 60ని తక్షణమే అమలు చేయాలని గత మూడు రోజులుగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి శానిటేషన్ పేషంట్‌కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రతినిధలు కోఠిలోని రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్. రమేష్‌రెడ్డి చాంబర్ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పి.సురేష్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు బి. కిషన్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూమిని కాపాడండి

- సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్

నవ తెలంగాణ -కందనూలు

మండల పరిధిలోని మంతటిలో గార్ల చెరువులో ఉండే చెరువు శిఖం భూమిని ఆక్రమించుకున్నారని అతడిపై వెంటనే చర్యలు తీసుకొని చెరువు శికం భూమిని కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ విజ్ఞప్తిచేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సూపర్డెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గంధం వెంకటరమణ దళితులతో కొన్న భూమికంటే ఎక్కువగా చెరువు శిఖం భూమిని ఆక్రమించుకున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పంచించి ఆక్రమణకు గురైన భూమిని కాపాడాలనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సుభాష్, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని దేదీనేనిపల్లిలో చేరుకున్న పీపుల్స్‌మార్చ్ పాదయాత్రలో భాగంగా మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ ఆధ్వర్యంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంటనే స్పందించి 2024లో రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే సమస్యను తప్పనిసరిగా పరిష్కరిస్తామని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాలకృష్ణ, బండి సాయిబాబా, దశరథం కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- రాష్ట్ర నోడల్ ఆఫీసర్, రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ ఎం. ప్రశాంతి

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన దిశాబ్ది ఉత్సవాల ఉమ్మడి జిల్లా నోడల్ అధికారిణి, రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ ఎం. ప్రశాంతి గురువారం కలెక్టర్ ఉదయ్‌కుమార్‌తో సమావేశమై జిల్లాలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణ రోజువారి కార్యక్రమాల ఏర్పాట్లపై ఆమె చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన దశాబ్ది ఉత్సవాలను జూన్ 2నుంచి 21 వరకు ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రం ఏర్పాటైన తొమ్మిదేళ్లలో జిల్లాలో ఒక్కోశాఖ సాధించిన విజయాలను తెలియజేస్తూ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారని కలెక్టర్ తెలిపారు. 4 మున్సిపాలిటీల్లో అన్ని ముఖ్యమైన పబ్లిక్ స్మారక చిహ్నాలు, భవనాలు 21 రోజులలో లైటింగ్ చేయాలన్నారు. జిల్లా స్థా యిలో జరిగే కార్యక్రమాలే కాకుండా నియోజకవర్గ, మండలస్థాయిల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 21రోజుల ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు ఎస్పీకి ఆదేశించారు. ఉత్సవాల ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో 143 రైతు వేది కలలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు సంబంధించిన రక్షక్ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలతో జిల్లాస్థాయిలో జిల్లా కేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు సురక్షిత గురించి ప్రజలకు వివరించనున్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. అదేవిధంగా దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహించాలని అన్ని శాఖల జిల్లా అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఉయ్యాలవాడ, సుఖ



జీవ న్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో దశాబ్ది ఉత్సవాల సన్నద్ధతపై ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 3న అన్ని రైతు వేదికల్లో తోరణాలతో అలంకరించి వేడుకలు నిర్వహించాలన్నారు. చుట్టూ పక్కల ప్రాంతం నుంచి ట్రా క్టర్లు, ఎడ్ల బండ్లు కట్టుకుని డప్పులు, డోలు బ్యండు బాజాలతో ర్యాలీగా రైతు వేదికలకు చేరుకునే విధంగా చూడాలని సూచించారు. జూన్ 2న తెలంగాణ అవిర్భావ దినోత్సవం నుంచి 22వ వరకు ఒక్కో శాఖ ద్వారా నిర్వహించాల్సిన వేడుకలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్, ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ సూర్యనాయక్, డాక్టర్ అరుణ, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ రాములు, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, ఎస్పీ కే. మనోహర్, అదనపు కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ మోతీలాల్, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు

సీఎం కేసీఆర్ జిల్లా పర్యటన విజయవంతం చేసేందుకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సీమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 6న మధ్యాహ్నం హెలికాప్టర్లో ముఖ్యమంత్రి నాగంకర్నూల్ జిల్లాకు చేరుకుంటారని, ముందుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన తర్వాత ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవ అనంతరం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. తదనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 6న జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికాలను ఆదేశించారు. సీఎం పర్యటన విజయవంతమయ్యేందుకు ప్రభుత్వ శాఖలు తమకు అప్పగించిన బాధ్యతలను చిత్త శుద్ధితో నిర్వర్తించాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులకు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు సకాలంలో పాస్‌లు అందజేయాలని సూచించారు. అలాగే అగ్నిమాపక శాఖ అగ్నిమాపక శకటాలను సిద్ధంగా ఉంచాలన్నారు. సీఎం పర్యటనకు అంబులెన్స్‌ను జిల్లా వైద్యాధికారి అందుబాటులో ఉంచాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్‌లు రెవెన్యూ అధికారులు చూడాలన్నారు. ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో పనిచేసే ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డితో కలిసి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవన ముఖ్యమంత్రిచే నిర్వహించే పూజా తదితర కార్యక్రమం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



నవతెలంగాణ- కల్వకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీపీ మనోహర అన్నారు. గురువారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయంతోపాటు, ఎంపీపీ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 22 వరకు జరిగే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రేపు ఉదయం తెలంగాణ తల్లివి గ్రహం వద్ద కార్యక్రమం ప్రారంభమవుతుందని అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. సమావేశంలో వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్లు సూర్య ప్రకాష్‌రావు, భోజిరెడ్డి, మనోహర్ రెడ్డి, కమిషనర్ ఆశిత్ కుమార్ పాల్గొన్నారు.

వంగూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయా లని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎస్ఆర్ ఫీల్లింగ్ స్టేషన్లను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడారు.. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఉ త్సవాలను పెద్దఎత్తున నిర్వహించాలని కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త అధికారు లందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, హరినాథ్, రాజా, రంగారావు, మందరాజేందర్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, లాలుయాదవ్, అంజి, రమేష్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, జూలూరి శ్రీను, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఈ నెల 3న జరిగే దశాబ్ది ఉత్సవాలను జ యప్రదం చేయాలని వ్యవసాయ మండల అధికారి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతు వేది కల వద్ద ఉదయం9: 00గంటల సమయంలో ఏఈవోల ఆధ్వర్యంలో నిర్వ హించనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులందరూ విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తాం..

నవతెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి 82 కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వంతో పోరాటం చేసి నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని వరప్రసాద్ రెడ్డి అన్నారు. భూ నష్టపరిహారంకోసం మండల పరిధిలోని బర్కత్‌పల్లి గ్రామస్తులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని ఆశ్రయించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి సూచన మేరకు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వరప్రసాద్ రెడ్డి గురువారం కెఎల్ఐడీ 82 కాల్వను బండోని పల్లిగ్రామస్తులతో కలిసి వరప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ తమ తమ తరతరాల నుండి సాగు చేస్తున్న విలువైన భూములు కోల్పోయిన సాగునీరు రావడం లేదని ఆరోపిం చారు. కాల్వల వెడల్పు తగ్గించుట కాల్వల వద్ద కల్వర్ట్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఐక్యత ఫౌండేషన్ క్యూట్ మెంబర్ ఎదుట మొరపెట్టుకున్నారు ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు విన్నవించిన ప్రతి అంశాన్ని చైర్మన్ రాఘవేం దర్ రెడ్డి దృష్టికి తీసుకపోతానని తెలిపారు. కే ఎల్ఐ డి 82 పనులు మండల పరిధిలో నత్తనడక సాగుతున్నాయని రైతుల పక్షాన చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి రానున్న కొద్ది రోజుల్లో ప్రత్యేక దృష్టి సారించినున్నారన్నారు. నేటికీ మండలంలో పనులు పూర్తికా కపోవడం చివరి ఆయకట్టు మాడ్గులకు పోయేపరిస్థితి ఇప్పట్లో కనబడుట లేదని, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తేనే తప్ప కాల్వ పనులు పూర్తికావని రైతుల పక్షన నిలబడి పోరాడి చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామ ని తెలిపారు. రైతుల ఇబ్బందులను గుర్తించి బండోనుపల్లివద్ద కల్వర్టు నిర్మాణాన్ని చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. త్వరలోనే పెద్ద ఎత్తున రైతులతో కలిసి కేఎల్ఐపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఎంపీ బ్రీజ్ భూషణ్ శరన్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

రెజ్లింగ్ క్రీడాకారిణిలపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ పార్టీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రీజ్ భూషణ్ శరన్ సింగ్‌ను తక్షణమే బాధ్యతల నుంచి తొలగించి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ కొల్లాపూ ర్ డివిజన్ కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత ఇరవై రోజుల నుంచి ఢిల్లీలో ఆందోళన చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇలా మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని వెంటనే అతడిని పదవులన్నింటినీ తొలగించి, విచారణ జరిపి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, నందు, శంకర్, కార్తీక్, రాజేష్, ఆకాష్, గణేష్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

బడిబాట కార్యక్రమం ద్వారా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు సాధించిన ప్రగతి, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపా యాలు, గుణాత్మక విద్య బోధనాంశాలను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధశాఖల అధికారులతో బడిబాట నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఈ నెల 3 నుంచి 17 వరకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగనుందని తెలిపారు. ప్రజలను, ప్రజాప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలు వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాగం కృషిచేయాలని సూచించారు. పాఠశాలల ఉపాధ్యాయులను, అధికారులు సంసిద్ధులను చేయడంతోపాటు బడిబయట పిల్లలను గుర్తించి, బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ నెల 3 నుంచి 17వరకు రోజు ఒక్కో కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలన్నారు. జిల్లాలోని 825పాఠశాలల్లో నమోదు శాతాన్ని అధికంగా పెంచే దిశగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలపై ప్రజల్లో నమ్మకం కలిగించి, వారిలోని అపో హలను తొలగించేందుకు ఉపాధ్యాయులు బడిబాట ద్వారా కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్య, అందిస్తున్న తీరుతోపాటు, బడుల్లోని బోధన, సదుపాయాలు, సాధించిన ఫలితాలతో తల్లిదండ్రుల విశ్వాసాన్ని పొందేందుకు విద్యాశాఖ అధికా రులు ఉపాధ్యాయులతో కలిసి ప్రయత్నించాన్నారు. తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, ప్రభుత్వ అందిస్తున్న నాణ్యమైన విద్య, మనఊరు- మనబడి కార్యక్రమం ద్వారా ఏర్పాటుచేసిన సదుపాయాలను వారికి తప్పనిసరిగా వివరిం చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఈవో గోవిందరాజులు, జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ అధికారిణి వెంకటలక్ష్మీ, లేబర్ ఆఫీసర్ ఫసిద్దిన్, సెక్టోరల్ అధికారులు బరపటి వెంకటయ్య, నూరుద్దీన్, షర్ఫుద్దీన్, మురళీధర్ పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం



నవతెలంగాణ- కందనూలు

జిల్లా నుంచి హజ్‌యాత్రకు వెళ్తున్న భక్తులను జామియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. జామే మసీద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖాదర్‌హజ్ యాత్రికులను వాలువా పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, హిందుస్థాన్ శాంతి సౌభ్రాతృత్వాలతో సుఖశాంతులతో పాడిపంటలతో మరింత అభివృద్ధిచెందాలని అల్లాతో ప్రార్థించాలని హజ్ యాత్రకు వెళ్తున్న భక్తులకు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్, ముస్లిం అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షుడు షేఖ్ యా కూబ్ బావాజీర్, మహమ్మద్ సాదిక్‌పాషా రక్షబంది, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ ఖజా బాబా, మహమ్మద్ నజీమ్, మహమ్మద్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జూపల్లి



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లిగ్రామ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి నిర్మల దంపతుల ఆహ్వానం మేరకుమాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు వనపర్తిలోని పద్మావతి గార్డెన్‌లో జరిగిన ఆదేర్ల కుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి-ప్రణతి వివాహ కార్యక్రమానికి హాజరై గురువారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, ప్రస్తుత ఎంపీటీసీ శశికళ, శివశంకర్, ఉపసర్పంచ్ మషన్న, వార్డు సభ్యులు మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణను విజయవంతం చేయండి

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 9 గంటలకు తాసిల్దార్ కార్యాలయంలో ఆవిష్కంణను నిర్వహించనున్నట్లు తాసిల్దార్ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. మండలంలోని అధికారులు, మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఉప్పునుంతల: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 9 గంటలకు తాసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణను నిర్వహించనున్నట్లు తాసిల్దారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఈ నెల 3న మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా దేశ ఆర్థిక ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను ఈ నెల 3న ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండలంలోని అన్ని రైతుల వేదికల వద్ద ఏఈవోల పర్యవేక్షణలో ఉత్సవాలను జరపడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బీఎల్‌వోలకు సమావేశం

నవ తెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం బీఎల్‌వోలకు తాసిల్దార్ మల్లికార్జునరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి ఓటర్ లిస్టులో ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకునే విధంగా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.



ఉపాధి పనుల పరిశీలన



నారాయణపేట టౌన్ : నారాయణపేట మండలంలోని జాజాపురం గ్రామంలో గురువారం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ , నాయకులు చేరుకొని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పనిప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేయాలని, కూలీలకు గడ్డపారాలు, గంపలు పారలు, వైద్యం కిట్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. కూలీలకు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కూలి డబ్బులు వారం,వారం చెల్లించాలని, సంవత్సరానికి 200ల పని దినాలు కల్పించాలని కోరారు. ఉపాధి పనిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. లేని పక్షంలో ఉపాధి కూలీలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, అనిల్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని.. వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పీ. వెంకటేష్



ధన్వాడ : మండలంలోని గునుముకుల ,కంసాన్పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పీ వెంకటేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న,సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రూపొందించాలన్నారు. ఉపాధి కూలీలకు దినసరి కూలి రూ.600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలకు రాష్ట్ర ప్రభుత్వమే పనిముట్లు అందించాలని, ఎండ తీవ్రత దృశ్య వడదెబ్బ తగలకుండా కూలీలకు నీరు, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. పని ప్రదేశాల్లో ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కూలీలకు ప్రమాద బీమా పథకం కింద మృతి చెందిన వారికి పది లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు శివగంగా , లక్ష్మమ్మ ,రాజేశ్వరి, రాజేశ్వరమ్మ , కౌసల్య , మంజుల, భవానీ , నీలమ్మ ,శివరాజు, మాణిక్యప్ప, తిమ్మన్న రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : సర్పంచ్



ఊట్కూర్ : విద్యార్థి దశ నుంచే క్రీడలో పాల్గొని జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు.. జిల్లా యువజన, క్రీడల శాఖ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఉట్కూర్ క్రీడా మైదానంలో మే ఒకటోతేదీ నుంచి 31మే వరకు వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉట్కూర్ గ్రామ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, ఎస్సై రమేష్, పీఆర్టీయూ గౌరవ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి , పీడీ రామ్మోహన్ గౌడ్, సత్యనారాయణగౌడ్ , వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు జగదీష్ గౌడ్‌లు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి సర్పంచ్, పీఆర్టీయూ గౌరవ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడాలు ఎంతో అవసరమన్నారు. ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ రోజు ఒక గంట మైదానంలో గడపాలని, మీకు ఇష్టమైన ఆటలలో ప్రావీణ్యం సంపాధించి ఉత్తమ క్రీడాకారులుగా తయారు కావాలని కోరారు. శిక్షకుడు జగదీష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాల ద్వారా ఎంతో మంది క్రీడాకారులను తయారుకావచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్, వై నరేష్, యువకులు నవీన్ గౌడ్ , అశోక్, ఆది, అరుణ్, అనిల్, సీనియర్ క్రీడాకారులు ,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయ నిర్మాణానికి విరాళం



గట్టు : ధరూర్ మండలం ఉప్పేరు గ్రామంలో వాల్మీకి ఆలయ నిర్మాణానికి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హను మంతు నాయుడు రూ.50016ల విరాళం అందజేశారు. ఈ కార్యక్ర మంలో ధరూర్ మండల అధ్యక్షులు సురేష్ , టీచర్ రంగన్న, గ్రామ అధ్యక్షుడు సంజీవ నాయుడు, రమేష్, హను మంతు, మాశన్న కృష్ణ,నాగర్ దొడ్డి రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు భూములకు బహిరంగ వేలం

ఉండవల్లి : మండలంలోని పుల్లూరు శివారులో వక్ఫ్‌బోర్డ్ భూములకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తాహసీల్దార్ వీరభద్రప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు పుల్లూరు గ్రామ పంచాయతీ వద్ద బహిరంగ వేలం ద్వారా భూములను కౌలుకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సర్వేనెంబర్ 163 లో 62.37 ఎకరాలు సర్వేనెంబర్ 520లో 21.30 ఎకరాలు సర్వేనెంబర్ 523లో 7ఎకరాల 35 కుంటల భూములకు వేలం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే రైతులు ముందస్తుగా రూ. పదివేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేలంలో స్థానిక అధికారులతో పాటు వక్ఫ్‌బోర్డు అధికారులు పాల్గొంటారని తెలిపారు.

రేపు బహిరంగ సమావేశం

ఊట్కూర్ : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 9గంటలకు బహిరంగ ప్రజా సమీక్ష ఉంటుందని ఎంపీడీవో కాళ్లప్ప గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల రెండో విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని శుక్రవారంతో గ్రామ సభలు ముగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమా వేశానికి పంచాయతీ కార్యదర్శులు , కూలీలు, ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు సకాలంలో హాజరుకావాలని కోరారు

స్మృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



ధరూర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు స్మృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం రాజీవ్ మార్గంలోని స్మృతి వానాన్ని కలెక్టర్ సందర్శించి దశాబ్ది ఉత్సవాల్లో అమరులకు నివాళులర్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. తాగునీరు తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయం వెనుక గల పరేడ్ గ్రౌండ్‌ను కలెక్టర్ సందర్శించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం శుక్రవారం జరిగే కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్టాల్స్, నీటిసకర్యం, వైద్య సదుపాయం తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు ఆర్ డీఓ రాములు, డీపీఆర్ఓ చెన్నమ్మ, ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి, మున్సిపల్ కమిషనర్ నర్సిములు, సీఐ చంద్ర శేఖర్, తాహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవాన్ని నిర్వహించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

ధరూర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని రైతు వేదికల్లో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశపు హాల్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని మండలాల అధికారులతో దశాబ్దీ ఉత్సవాలలో భాగంగా నిర్వహిం చనున్న రైతు దినోత్సవంపై మాట్లాడారు. ఈ నెల 3న రైతు వేదికల వద్ద రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తుండటంతో రైతు వేదికలకు లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఉత్సవాల లోగో ముగ్గు వేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి గ్రామం నుంచి రైతులకు ముందస్తుగా సమాచారం చేరవేయాలని ఇందుకు తగిన కరపత్రాలను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ర్యాలీతో రైతు వేదికలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ సాధించిన ప్రగతిని రైతులకు వివరించాలన్నారు. అలాగే రైతు బీమా, రైతు బంధు, 24 గంటల విద్యుత్ తదితర పథకాలపై రైతులతో మాట్లాడించాలని పేర్కొన్నారు. ఉత్తమ రైతులకు సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యద ర్శులు నిర్వహించుకోవాలని సూచించారు. వరికి బదులు ఆరు తడి పంటలైన కంది, ప్రత్తి, ఆయిల్ ఫామ్ లాంటి పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించా లన్నారు. వెయ్యి మంది రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకో వాలని, వారికి నాణ్యమైన భోజన వసతి కల్పించాలన్నారు. అన్ని గ్రామాల్లోని రైతు వేదికలను పర్యవేక్షించి శనివారం జరిగే రైతు దినోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీ ఏ ఓ గోవింద నాయక్, ఇరిగేషన్ రహీముద్దీన్, శ్రీనివాసులు, కార్యాలయ అధికారి మదన్ మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఉండవల్లి : ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ సందర్భంగా నిర్వహించనున్న తెలంగాణ దశాబ్దీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్పెషల్ అధికారి భీమేశ్వరరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. గురువారం ఉండవల్లి తాహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు ,పంచాయతీ కార్యదర్సులు, వ్యవసాయ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రైతు దినోత్సవ వేడుకల సందర్భంగా రైతు వేదికల్లో వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీలోనూ రైతు వేదికలోనూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టా లన్నారు . 21 రో జుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో సర్వం సిద్ధంగా ఉంచి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి, వ్యవసాయ అధికారి సురేఖ , డిప్యూటీ తాహసీల్దార్ జయంతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మరికల్ : మండలకేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతిని ధులు,అధికారులు , గ్రామప్రజలు , యువకులు, మహి ళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు .. దశాబ్దీ ఉత్సవాలను నిర్వహి స్తున్నట్లు తెలిపారు.

మండలకేంద్రంగా ప్రకటించేవరకు పోరాడుదాం

- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ

నారాయణపేటటౌన్ : కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించే వరకూ పోరాడుదామని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ అన్నారు. గురువారం కోటకొండను మండలకేంద్రంగా ప్రకటించాలని చేపట్టిన దీక్షలను 23వ రోజు ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సౌలభ్యం కోసం జిల్లాలు, మండలాల ఏర్పాటు ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాల్లో నూతన మండలాలుగా ఏర్పడుతున్నాయన్నారు. నారాయణపేట జిల్లా ఉద్యమంలో నారాయణపేట మండలం కోటకొండను జిల్లా సాధనలో ముందుండి అగ్రభాగాన నిలిచిందని అన్నారు. నారాయణపేట మండలంలోనే పెద్ద గ్రామంగా కోటకొండ గ్రామం ఉందన్నారు.చుట్టూ గ్రామాలకు కేంద్ర బిందువుగా ఉన్న కోటకొండ గ్రామం ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్‌కు కూత వేటు దూరంలో ఉందని పేర్కొన్నారు. ఇటు జిల్లా కేంద్రానికి 18కిలో మీటర్ల దూరం ఉందని, కోటకొండను మండల కేంద్రంగా ప్రకటిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ ఉన్నాయని పేర్కొన్నారు. రెండు ప్రభుత్వ పాఠశాలలు రెండు ప్రైవేటు పాఠశాలలు. ఆయుర్వేధిక్ వైద్యశాల, పశు వైద్యశాల సబ్ సెంటర్ , అంగన్వాడి సెంటర్లు , బ్యాంకు , వారాంతపు సంత , సబ్‌స్టేషన్ , పదో తరగతి పరీక్ష సెంటర్, బీటీ రోడ్డు , చుట్టు పక్కల గ్రామాలకు ఎంతో సౌలభ్యంగా కోటకొండ ఉందని ఆయా గ్రామాల ప్రజలు భావిస్తున్నారన్నారు. ఈ గ్రామాన్ని ప్రభుత్వం మండలకేంద్రంగా ఎందుకు ప్రకటించ చడంలేదో అర్థంకావడం లేదని అన్నారు. కోటకొండలో స్వచ్ఛందంగా చుట్టుపక్కల గ్రామా ప్రజలు గత 23 రోజులుగా కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని స్వచ్ఛందంగా రిలే దీక్షలో కూర్చుంటున్నా మీకు కనబడలేదా అని అడుగుతా ఉన్నాం. స్వచ్ఛందంగా గత 23 రోజులుగా దీక్షలో కూర్చుంటున్న మీ అందరికీ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున విప్లవ అభినందనలు తెలియజేశారు.అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మండలకేంద్రంగా ప్రకటించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో రాజకీయ జెండాలు పక్కన పెట్టి కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని ఏర్పాటైన కోటకొండ మండల సాధన కమిటీకి రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కోటకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేసే వరకు కలసి పోరాడుదామని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం స్పందించి అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. శుక్రవారం మండల సాధన కమిటీ ఆధ్వ ర్యంలో జరిగే బైక్ ర్యాలీలో మేము కూడా పాల్గొని విజయవంతం చేస్తామని అ న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి బీ. రాము, బీజేపీ రాష్ట్ర నాయకులు కే. శ్రీనివాస్, సర్పంచ్ విజయలక్ష్మి, కోట కొండ ఎంపీటీసీ కే. అనసూయ, మండల సాధన సమితి కో కన్వీనర్లు కాశీనాథ్, ఎడ్ల రాజు, సక ప్రవీణ్, చెన్నప్ప, జి. వెంకట్రాములు, రామ కృష్ణ, ఎదురింటి రాములు తదితరులు పాల్గొన్నారు.



వివాహవేడుకల్లో.. మున్సిపల్ చైర్మన్



ధరూరు : గద్వాల జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కేఎస్. ఈవెంట్ హాల్లో జరిగిన మాదక్క వివాహ వేడుకల్లో గద్వాల మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం 3వవార్డులో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు కోటేష్, రంజిత్ కుమార్, క్రాంతికుమార్, కమ్మరిరాము భగీరథ, వంశీ, బీ. శంకర్, ముని రెడ్డి, గోనెగండ్ల జగదీష్, వీరేష్, వడ్డేకృష్ణ పాల్గొన్నారు. అలాగే గద్వాల నియోజకవర్గం దరూర్‌మండలంలోని ర్యాలంపాడు, ద్యాగదొడ్డి ,రేవుల పల్లి, ఉప్పేరు , వామన్‌పల్లి నిలహళ్లి ,నెట్టెంపాడు గ్రామాల్లో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులకు కానుకలను అందజేశారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి



అయిజ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి ఆకాంక్షించారు. గురువారం పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమంలో దళిత, బడుగు ,బలహీన వర్గాల పాత్ర వెలకట్టలేనిదని, ఉద్యమంలో దళితులే కీలకం కావడంతో తెలంగాణ ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి ముఖ్యమంత్రి దళితులు చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి దళితులను మొసం చేశారని మండిపడ్డారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని, నీళ్లు నియామకాలు నిధులు పేర్లతో కల్లబొల్లి మాటలు చెప్పి దళితులను మోసం చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో మిగిలిపోయారని ఎద్దేవాచేశారు. దళిత బంధు పేరుతో దళితులకు ఆశ చూపి పదివేల మందిలో ఒకరిద్దరుకు మాత్రమే ఇచ్చి మిగతా వారిని అవమానపరచడం దురదృష్టకరం అంటూ రాష్ట్రంలో ఒక్క శాతం ఉన్న వెలమలకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చి 20 శాతం ఉన్న దళిత సామాజిక వర్గానికి ఒక్క మంత్రి పదవి మాత్రమే ఇవ్వడం దళితులను అవమానం పరచడం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులలో బడుగు బలహీన వర్గాల సమానత్వానికి ,అభివృద్ధికి పాటుపడే పార్టీ కేవలం ఒక కాంగ్రెస్ మాత్రమే నని భవిష్యత్‌లో సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని మరి ఇందిరమ్మ పాలన తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గిత్తల దేవరాజు , సీనియర్ నాయకులు సాంబశివుడు ,నాయకులు మైనర్ బాబు ,దేవేందర్ ,సులోచనమ్మ రవీందర్ ,మాస్టర్ మధు పాండురంగరాజు సత్యానందం లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలి : ఐఎఫ్‌టీయూ



ధరూర్ : తెలంగాణ విద్యార్థి అమరవీరుల ఆశయాలు నెరవేర్చల్సిన బాధ్యత ప్రభుత్వనిదే అని, ప్రజస్వామ్య తెలంగాణ ఏర్పాటే అమరులకు నిజమైన నివాళి అని గంజిపేట రాజు, ఐ ఎఫ్‌టీయూ , కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన విద్యార్థి అమర వీరులకు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో స్థానిక గద్వాల జిల్లా కేంద్రంలోని గంజిపేటలోని ఇఫ్ట్ జెండా కట్ట వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంజిపేట రాజు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించ తలపెట్టిన దశాబ్ది ఉత్సవ ఆర్భాటాలు ఎవరి కోసమని ప్రశ్నించారు. వందలాది మంది బలిదానాలు చేశారో వారి ఆశలు, ఆకాంక్షలు ఈ పదేండ్లలో నెరవేరలేదని అన్నారు. కోటి ఆశలతో విద్యార్థులు, నిరుద్యోగులు, సకల జనులు ఉద్యమించిన వాళ్లను మోసం చేసి తెలంగాణా ద్రోహులను అందలమెక్కించారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లయిన సందర్భంగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని, నిలువ నీడ లేని పేదలకు డబుల్ బెడ్రూం లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రతి ఒక్కరికీ రూ. 10కేజీల సన్నబియ్యం తో పాటు పన్నెండు రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని, బీసీబంధు అమలు చేయాలన్నారు. నిరుద్యోగులకు రూ.10వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పటికీ పేదల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వందల కొలది త్యాగాలు, కోట్లది ప్రజాల జీవితల్లో వేల కాంతుల కాయించిన రోజు, ఎన్నో పోరాటాలు తరతరాల బానిస సంకెళ్లను తెంచిన రోజు,ఎన్నో గొంతుకలు కలిసి ఒక్కసారిగా దిక్కులు పెక్కటిల్లేలా జై తెలంగాణ అంటూ నినదించిన రోజు అని , లాఠీలు, తూటాలకు బలైన అమరవీరుల సాక్షిగా లక్ష ఉద్యోగాలభర్తీ, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో.. ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ నాయకులు బాబు, ఆంజనేయులు, గోపి, వెంకటేష్, మన్యం, మహ్మద్, ప్రవీణ్ ,జమ్మన్న, కుమార్, హనుమంతు, అశోక్, గోవర్ధన్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రయాణాలు అటో.. ఇటో ..!

- పరిమితికి మించి ప్రయాణికుల తరలింపు
- కూలీలుగా మారిన విద్యార్థులు
- పేపర్లకే పరిమితమైన బాలకార్మిక నిర్మూలన వ్యవస్థ
- సత్పాలితాలివ్వని ఆపరేషన్ ముష్కాన్

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని వివిధ మండలాలలో ఆటో ప్రయాణం అంటేనే ప్రమాదకరంగా మారిన పరిస్థితి. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించడమే ఇందుకు కారణం.. సరుకు రవాణా వాహనాల్లోనూ పరిమితికి మించి కూలీలను తరలిస్తున్నారు. విద్యార్థుల నుంచి మిరప కూలీలు తదితర అవసరాల రీత్యా ప్రజలు ఆటోలనే ఆశ్రయిస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలను కట్టడి చేయడంలో అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కేవలం పత్రాల తనిఖీ, అపరాధ రుసుం వేయడంతోనే సరిపెట్టుకుంటున్నారన్న విమర్శలు లేకపోలేదు.అధికారులు ప్రమాదాల పరంపర, క్షేత్రస్థాయి పరిస్థితు లను విశ్లేషించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పత్తి, మిరపకూలీలతో పాటు విద్యార్థులను తరలిస్తున్న ప్రస్తుత తరుణమే మార్పునకు సరైందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో బాలలే అత్యధికంగా కార్మికులుగా మారి బలపాలు పట్టవలసిన చేతితో వ్యవసా పొలాలు, ఇండస్ట్రియల్‌లలో తదితర పనులకు వెళ్తున్న పరిస్థితి దాపురించింది. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన అధికారులు తూ తూ మం త్రంగా దాడులు చేసి చేతులు దులుపు కోవడం విశేషం. జిల్లాలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఆటోలలో కూలీలు, చిన్నారు లను తరలిస్తున్న అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.

